శ్రీ దొండపాటి
సహాదర కుమార్

మధుసూదనరావు ఆఫీసులో పది రోజులు శెలవుపెట్టి - సంక్రాంతి పండుగ ఇంకా వారంరోజు లుండనగా మద్రాసు సెంట్రల్‌లో గుడివాడకు టికెట్ కొనుక్కొని రైల్లో కూచున్నప్పుడు-అంతు లేని ఆలోచనలు- అతనిలో ఒక్కొక్కటే గుప్పున పైకి లేగసాగినాయి. అతని మనో ఫలకంమీద ప్రథమంగా కన్పించిన వ్యక్తి: కమల! అటుపైన అతని తలిదండ్రులూ, ఇతర మిత్రులూ, ఊళ్ళోని గ్రంథాలయం, ఊరిబయట వంతెనా - వరసగా స్మృతి పథంలో బొమ్మలమల్లే కదుల్లాడినాయి. కమల నేరుగా శెలవుతీసుకొని మద్రాసు నుంచి తన దగ్గరకే రమ్మని పది ఉత్తరాలు రాసింది. ఆ ఉత్తరాల్లోని ప్రతి పంక్తి మధు హృదయంలో నిర్వచించేందుకు వలనుపడని అగణిత భావనలను ఉద్దీప్తంచేసి గిలిగింతలు పెడుతున్నాయి. అయితే ఏ పరిస్థితిలోనూ-ప్రథమంగా తను జన్మించిన గ్రామాన్ని చూచి...తలిదండ్రుల్ని పలక రించి - మిత్రుల్ని - బంధువుల్ని పరామ ర్శించి...రెండు రోజులపాటు లైబ్రరీలో పుస్తకాల్ని తిరగేస్తూ కాలం గడపంది - మరోచోటికి వెళ్ళడం సుతరామూ ఇష్టం లేదు. మిత్రులతో కబుర్లేసుకుంటే ఇట్టే కాలం గడిచిపోతుంది. చిన్ననాటి విష యాలూ, హైస్కూల్లో చదివేప్పటి సంగ తులూ - కాలేజీ అనుభవాలూ...ఇంకా ఎన్నెన్నో సంగతులు దొర్లిపోతాయి. గ్రంథాలయం గడియారం పది గంటలు కొట్టడంతో అంతా లేవడం - మరల ఊరి బయట - తమిరిశపేరున్న వంతెనమీద కూచోని లోకాభిరామాయణంలోకి దిగటం ఇదీ వరస!

బయలుదేరబోయే ముందు రోజున తన మామ రాసిన ఉత్తరంలో కూడా తప్పక రావలసిందనీ, నీకోసం ఎదురుచూస్తుంటా మనీ వున్నది. క్రిందటి సంక్రాంతినాటికి తను అవివాహితుడు. హృదయానికి గాలం వేసి తనవేపు లాక్కునే వ్యక్తులు అప్పటికి ఏర్పడలేదు. నిర్విచారంగా, నిర్లక్ష్యంగా స్నేహితులతో ఆ కబుర్లూ ఈ కబుర్లూ చెప్పుకుంటూ కాలం వెళ్ళబుచ్చేవాడు. యూనివర్సిటీ పరీక్షలు రాసి...ఇంటికి రావటంతోనే సంబంధాలు రాసాగినాయి. కట్నం ఆశే లేకుండానే - పెళ్ళి కుదిరి పోయింది. వాళ్ళ నాన్న కథనం ప్రకారం .. తన మామ.. కాస్త నోరుగలవాడు! గవర్నమెంట్‌లో పలుకుబడివుంది. కాస్తలో తిమ్మిని బమ్మి, బ్రహ్మిని తిమ్మి చేయగల సమర్థుడు. పెళ్ళి కావటంతోనే మద్రాసులో ఉద్యోగమయింది. ఈ రోజుల్లో.. ఇట్టే కాలేజీ వదలగానే ఉద్యోగం దొరకటం ఏమంత తేలికైన పని కాదు. దీని కోసమనే.. తన తండ్రి కట్నం విషయంలో ఎలాంటిపట్టుదలా చూపలేదు. ఇక కమల విషయం: తనకు అన్నివిధాలా తగినపిల్ల! నాలుగోఫారం దాకా చదివి చదువుకు తిలాంజలిచ్చింది......

ఆరునెలల క్రితం తను ఊరువదలి వచ్చాడు. అప్పటికీ ఇప్పటికీ ఊళ్ళో ఎన్నిమార్పులు వచ్చాయో? తనతో పాటుగా కాలేజీలో చదువుతున్న స్నేహితుల్లో కొంతమంది తప్ప ఇళ్ళదగ్గరే కూచున్నారు. ఒకళ్ళిద్దరు పాసయికూడా పైచదువులకు వెళ్ళేతాహతు లేక...కట్నాలపేరుతో ఏదైనా భాగ్యం లభిస్తుందేమోనని...... వాళ్ళ తలిదండ్రులు అట్లకోసం ఎదురు చూస్తున్నారు. వాళ్ళ బ్యాచ్‌లో తనొ క్కడే ఉద్యోగరీత్యా ఊరును వదలి పెట్టింది. పట్టణాల్లో రోజూ సినిమా చూస్తూ... మూడు నాలుగు ప్యాకెట్లు సిగరెట్లు కాలుస్తూ......హోటల్లో కాఫీలు తాగుతూ కాలం వెళ్ళబుచ్చటానికి అల వాటుపడ్డ తన మిత్రబృందం ఆ పల్లెటూళ్ళో ఎలా వున్నదో అని ఆశ్చర్యపడుతున్నాడు. పేటలో కొంతమంది...పిల్లా పేక ఆడుతూ కాలాన్ని గడుపుతూ వుంటారు! మరి కొంతమంది గ్రంథాలయంలో కూచుని పత్రి కల పేజీలు తిరగేసినంతసేపు తిరగేసి ఆపైని ...ఊళ్ళోని ఏదో విషయంమీద వాదో పవాదాలు చేసుకుంటూ వుండొచ్చు! లేదా గ్రంథాలయం అరుగులమీద కూర్చొని పెద్ద మనుష్యులతో-ధాన్యం లెవీరేట్ల విషయాలను గూర్చి, కృష్ణ ఆనకట్ట రక్షణను గూర్చి - రాయలసీమ కరువును గూర్చి, ఆంధ్ర రాష్ట్రం విషయం, పొట్టి శ్రీరాములుగారి నిరాహారదీక్ష విషయం, వివిధ రాజకీయ వర్గాల్ని గూర్చి వాదోపవాదాలు చేస్తూ వుంటారు!

క్రొత్తగా మున్సబుగిరి వెలిగిస్తూన్న తన స్నేహితుడు సీతారామయ్య ఏం చేస్తు న్నాడో?......

మధు హృదయంలో రకరకాల భావనలు .. దూదిపింజెలకు మల్లే...పైకి ఎగుస్తు న్నాయి. ఏదో ఒక తెలీని ఆనందం ఉబుకు తోంది. హృదయపు అంచులచుట్టూ... అంతులేని భావ పరంపరలు...తేనెటీగలకు మల్లే చేరి ఒక మాధుర్యాన్ని తీసుకొచ్చి పరవశత్వాన్ని కలిగిస్తున్నాయి.

రెండోరోజు ఉదయం మధు ఎనిమిది గంటలకల్లా గుడివాడలో రైలుదిగేడు. పెట్టె, బెడ్డింగ్ కృష్ణమోహన్ అండ్ కో; మిత్రుడిదగ్గర వదిలేసి...మూడు మైళ్ళ దూరంలోవున్న తన గ్రామానికి కాలి నడకనే బయలుదేరాడు! రోజూ మూడు మైళ్ళు నడిచివచ్చి గుడివాడ హైస్కూల్లో చదువుకున్నప్పటిరోజులు మధు కళ్ళ ముందు ఇట్టే తిరిగిపోయాయి! ఈ బజార్లూ, ఈ దుకాణాలూ...అన్నీ అతనికి పరిచిత మైనవే! సెంటర్ దాటి రోడ్డుమీద నడు స్తూంటే...మధు తనకు తాను...ఉదయం వచ్చి సాయంత్రానికల్లా ఇంటికి తిరిగి పోయే థర్డుఫారం విద్యార్థిలా ఫీలయ్యాడు.

గుడివాడ బయటికి వెళ్ళడంతో - వాళ్ళ వూరుమీదుగా వెళ్ళే కాలవ కన్పించింది. కాలవ ప్రక్కనే.. "దొండపాడు 3మైళ్ళు" అని రాసిన బోర్డు వుంది. ఆ పేరు ఒకటికి పదిసార్లు చదువుకున్నాడు. అది అతను జన్మించిన స్థలం. పెరిగి పెద్దవా డయ్యాడు. చదువుసంధ్యలు నేర్చాడు. రక రకాల అనుభూతుల్ని నేర్పింది-ఆ వూరు. ఇలాగే అతని తాతలు, ముత్తాతలు ఇక్కడే పెరిగి వాళ్ళ అలవాట్లను వదిలి వెళ్ళారు. ఇకరాబోయే సంతతికి మధులాంటి ఎంతో మంది యువకులు.. తమ అనుభూతుల్ని, తమ ఆచారాల్ని, తమ సంస్కృతిని వదిలి వెళ్తారు. వాళ్లు కూడా ఇలాగే...అప్పుడు

"ఏంటోయ్! ఊళ్ళోవాళ్లు చస్తుంటే నీ కెందుకా బాధ! వాళ్ళ వైషమ్యాలను గూర్చి నీవేమీ చింతించనక్కర్లేదు!"

'ఇది నా స్వగ్రామం! ఇక్కడే నేను పుట్టి, పెరిగి, పెద్దవాణ్ణయ్యాను' అని సగర్వంగా చెప్పుకుంటారు!

మధు కాలువగట్టునే నడుస్తున్నాడు. సూర్యుడి లేతకిరణాలు నీటి అలలమీద పడి తళతళ లాడుతున్నాయి. నీళ్ళు తన వూరు వేపుకు...చరచరా నడుస్తున్నాయి. భూమిని తడిపి, పొలాల్ని సస్యశ్యామలం చేసి రైతును నాలుగు కాలాలపాటు జీవింప చేస్తున్న కాలవ నీటిమీద మధుకు సానుభూతి ఏర్పడింది. ఏదో ఆనందం పొంగిపోతూండగా...ఒక్కసారిగా నిలబడిపోయి కాలవకు అటువేపూ ఇటువేపూ వున్న పొలాల్ని చూచాడు. ప్రతిచోటా పంట కుప్పలు కన్పిస్తున్నాయి. పొలాల్లో రెండో పైరు మిసమిస లాడుతోంది. జనుం పెరిగి తల లూపుతోంది. మినుము పెసర, పిల్లి పెసర - కాడలు భూమినిండా అల్లుకొని... పచ్చదనంతో కప్పివేశాయి. పొలం గట్ల చుట్టూరీ తాటిచెట్లు...కాపలా కాస్తున్న వాటికిమల్లే నిల్చున్నాయి. 'ఈ గ్రామసీమల పచ్చదనం - ఈ ప్రశాంత వాతావరణం - మరోచోట కన్పించటం దుర్లభం' అని మధు అనుకొని ముందుకు సాగాడు.

ముందుకు సాగుతున్న కొద్దీ...మధు ఆనందానికి హద్దు లేకుండా పోతున్నది. నిండుగా ప్రవహించే కాలవ, కాలవమీద ధగధగా మెరిసే సూర్యకిరణాలు, కాలవ ప్రక్కనే.. వరసగా నిలుచున్న రకరకాల చెట్లవరస; ఆ పచ్చటిచెట్లమీద రంగు రంగులపూలు; ఇలాంటి ప్రాకృతికశోభకు మధు హృదయం నెమలిలా నాట్యం చేస్తున్నది. ప్రవహించే నీళ్ళతోపాటుగా తను ముందుగా నడుస్తున్నాడు. కాలవలో చెట్ల నీడలు కదులుతున్నాయి. బాగా విరిసి, పూచిన రకరకాలపూలు చెట్లనుంచి రాలి కాలవలో ముందుకు సాగుతున్నాయి - పడవలకు మల్లే! కాలవప్రక్కన అక్కడక్కడ చేపలుపట్టుకునేవాళ్ళు కూచుని.. గాలాల్లో ఎరల్ని ఇరికించి వ్యగ్రప్రయత్నంలో వున్నారు.

ఊరు సమీపిస్తున్న కొద్దీ...మనుషులు ఎదురవుతున్నారు. యోగక్షేమాలు అడిగి ముందుకు సాగుతున్నారు. ఒకళ్ళిద్దరు - 'కాలేజీకి సంక్రాంతి శెలవలా' అని అడిగేరు. వాళ్ళకు మధు కాలేజీ [illegible] చేసి ఉద్యోగం చేస్తున్నాడనే విషయం [illegible]! ఇంకా ముందుకు సాగినకొద్దీ - [illegible]

[illegible] ★

కన్పించిన మనిషల్లా మాట్లాడిస్తున్నాడు. ఎవరో అడిగారు - 'ఆఫీసుకు సంక్రాంతి శెలవలా!' అని! స్కూళ్ళకూ కాలేజీలకూ ఆఫీసుల కక్కడా శెలవలుంటాయనే ఆపల్లెటూరి మనుషుల భావం! ఈ తబ్సీళ్ళన్నీ వాళ్ళకు తెలియాల్సిన అవసరంమాత్రం ఏముంది?

మధు ఊళ్ళోకి ప్రవేశించటంలో అనిర్వచనీయమైన ఆనందం - అతని చుట్టూ పరవళ్ళు తొక్కుతోంది! ప్రతి ఇంటికీ సున్నంకొట్టారు. ఇళ్ళముందు రకరకాల ముగ్గులు, ముగ్గులమీద గొబ్బెమ్మలు అతి అందంగా అమర్చబడ్డాయి. ప్రతి ఇంటి ఆవరణల అలంకరణలు రాబోయే శుభసూచకాన్ని ద్యోతకం చేస్తున్నాయి. 'నెల పండం'తోనే చలినైతం లెక్కచేయక.. తెల్లవారుఝాము నాలుగు గంటలనుంచే... 'శ్రీన్నె నమిన్నారా రామా !' 'హరిభజనమే జీవనమురా' అంటూ రకరకాల అలా పనలతో ఇంటింటికీ తిరిగే హరి దాసుళ్ళు - మధు కంట పడ్డారు. తను బాగా ఎరిగిన మోటూరు హరిదాసుకు నెత్తిమీద అక్షయపాత్ర పెట్టుకొని నత్తి నత్తిగా పదం పాడుతూ......తంబురా - తాళాలు లయతప్పకుండా వాయిస్తూ... తనముందునుంచే...ప్రక్క బజాల్లోకి వెళ్తున్నాడు. వదేళ్ళ కుర్రాడు.. తాళంవేస్తూ, పదం పాడుతూ - అతన్ని అనుగమిస్తున్నాడు - పైపెచ్చు చంకలో జోలె తగిలించుకొని! ఊరికి ప్రారంభంలోనే వున్న చాకలివాళ్ల ఇళ్ళముందు కోడి పుంజులు సంక్రాంతి పండుగరోజు జరగబోయే పందేలకుగాను తయారీలో వున్నాయి. గుడ్డల మూట గూడకు తగిలించుకొని వస్తూన్న చాకలి - మధును చూచి - 'ఏం బాబుగారూ! బాగున్నారా?సాలారోజుల్నుంచి కనిపిచ్చటమే లేదేమండీ! ఎక్కడేంటి చదివేది - బందరా - బెజవాడా - కాకినాడా?' టూకీగా సమాధానం చెప్పి మధు ముందుకు బయలుదేరాడు. రకరకాల మనుషులు ఎదురవుతున్నారు. కుప్పనూరిపిళ్లె కూడావిడిలో వున్నారు-చాలకుండి! కావిళ్లతో చెరువునుంచి నీళ్లు తెచ్చుకుంటున్న ప్రతిమనిషీ- మధును పరామర్శించి మరీ ముందుకు సాగుతున్నారు. యుక్తవయసులో వున్న ఆడపిల్లలు మధును చూచి...గబగబా లోనికెళ్లి కిటికీలగుండా తొంగిచూస్తున్నారు. మధుకంటే పెద్దవయసు ఆడవాళ్ళుకూడా ఒకటి రెండు చోట్ల - వాకిట్లో నుంచి గబగబా లోనికెళ్ళి తలుపుచాటునుంచి గుసగుసలాడుతున్నారు - 'బసవయ్య మామగారి మధుసూదనుడు' అని! చెరువుకు కొంచెందూరంలోనే-తనతో చదువుకున్న శాస్త్రి బామ్మగారు మడినీళ్ళు తెచ్చుకుంటూ - మధును చూచి ఆగి-'ఏం బాబూ! మద్రాసులో వుంటున్నావటగా, ఎప్పుడొచ్చావు?... మా అబ్బాయి వాల్తేరులో బి. ఏ. లో చేరాడు. ఇవ్వాళో రేపో వస్తాడు...... అయినా మీరు మీరు ఉత్తరాలు రాసుకోకుండా వుంటారా?...' అని ఏవేవో అడిగి సమాధానాలు చెప్పించుకున్నాక ఆవిడ ముందుకు సాగిపోయింది.

మధు హృదయం పులకితమయిపోయింది. ఈ ప్రేమ, ఈ వాత్సల్యం, ఈ ఆదరాభిమానాలు.. ఇంతకుముందు ఇంత మిన్నగా తన కెన్నడూ లభించలేదు. తను ఈ ప్రదేశం వదిలివెళ్ళాక - ఇక్కడి మనుషుల మీద, ఇక్కడి వాతావరణంమీద - ఏదో తెలీని ఆకర్షణ అతని హృదయంలో జనించింది. ఈ కారణంగా రోజూ మధు తన గ్రామాన్ని గూర్చి ఏవో వూహలు అల్లుకుంటూనే వుంటాడు! ఇక్కడ వాళ్ళకు కూడా తనమీద ఇలాంటి భావాలు కలగడానికి కారణం: 'తను మద్రాసులాంటి నగరంలో ఉద్యోగం చేస్తూ ఈ గ్రామానికే పేరు తెస్తున్నానని!' ఇలా ఆలోచిస్తూ మధు చెరువుగట్టుమీదికి వచ్చాడు. అతని సంతోషానికి మేరలేకపోయింది. వూరి మధ్యలో చెరువు! చెరువునిండా నీళ్ళు! నీళ్ళను తామరాకులు పచ్చదనంతో నింపివేశాయి. ఆ పచ్చదనం మధ్యనుంచి... ఎఱ్ఱటి తామరపూలు తమ సౌందర్యాన్ని వెదజల్లుతున్నాయి. దీంతోపాటుగా... తామరాకులక్రింద దాక్కొనివున్న చేపపిల్లల్ని తినేందుకు తెల్లటి కొంగలు...నీటిలోని తామరాకులమీద నిల్చొని జపం చేస్తున్నాయి. ఆ నీళ్ళలో తామరాకుల క్రింద ఊపిరాడక...ఏదో వెలుగును చూచేందుకు చేపలు తామరాకుల్ని చీల్చుకొని పైకెగురుతున్నాయి. అలా ఎగిరినప్పుడు - ఉదయపు సూర్యుని లేతకిరణాలు వాటిమీద ఫోకస్ అయి ఒక క్రొత్త అందాన్ని సృష్టిస్తున్న సమయానికే... ఎప్పటినుంచో కాచుకొని కూచున్న తెల్లటి కొంగలు గబుక్కున ముక్కుల్ని చాపి... ఆ సౌందర్యాన్ని ఒక్క సెకనులో అంతం చేస్తున్నాయి. మధుకు ఇదంతా ఏదో లీలగా తోచింది. ఇదివరకు తనెప్పుడూ పరిస్థితుల్ని ఇలా చూడ్డానికి అలవాటు పడలేదు. ఎందుకో - కొంగల్ని చూచి అనుకున్నాడు. 'ఇంత అందంగా విరజిమ్ముకొని వున్న సౌందర్యంలో ఏదో ఒక భంగం వాటిల్లుతూనే వున్నది. ఈ ప్రశాంత తటాకంలో కల్లోలాన్ని రేపుతున్న ఈ అసౌందర్యాన్ని తీసేయటం - చాలాముఖ్యం!'

ప్రశాంతంగా వున్న చెరువు - చెరువులో అత్యంతమనోహరంగా పచ్చటి తామరాకులమధ్య వికసించిన ఎఱ్ఱటిపూలూ వాటి ప్రక్కన తెల్లటికొంగలు - చూడ్డానికి చాలా అందంగా వున్నది - దృశ్యం! కాని దొంగ జపంచేస్తూన్న కొంగల్ని మాత్రం మధు చూచి సహించలేకపోయాడు. ఒక్కసారిగా చెరువుచుట్టూ తిరిగి వాటిని లేచిపోయేట్టు చేయాలని అనుకున్నాడు కాని...చేయలేదు.

చెరువుచుట్టూ రాండుగా కట్టబడివున్న ఇళ్ళు, డాబాలూ...ఈ ప్రక్కనుంచి అందంగా కన్పిస్తున్నాయి. ఇలా చూస్తూ ముందుకు నడుస్తున్న మధుకు - చెరువుగట్టుమీద - గ్రంథాలయానికి కొంచెం ఇటువేపున...రిటైరయిన ఆఫీసర్లకు మల్లే తామరాకులమీద పొంచికూచున్న కొంగలకు మల్లే - పొలం పనులకు వెళ్ళలేని ముసలా-ముతకా కూచుని.. లంక పొగాకుతో చేబ్రోలు పొగాకుకూ ఉన్న తారతమ్యాన్ని గూర్చి, వడ్లు బాగా పండిన పొలాల్ని గూర్చి...చర్చించుకుంటున్నారు. ఇలాంటి నాలుగుమూడుతరాల

> "పేచి అన్నది రాకుండా మీ దంపతులు ఎలా కాలం వెళ్లబుచ్చుతున్నారో నాకు అర్థం గాకుండా వున్నది. నిజంగా మీ వుభయుల మధ్యా ఎన్నడూ పేచీయే రాదా?"
>
> "రాకేం-తరుచు వస్తూనే వుంటాయి"
>
> "అయితే మరి అవి ఎలా తగ్గిపోతాయ్?"
>
> "ఏముందీ?-పేచీ వచుతున్నట్లు నేను మా ఆవిడకు ఎన్నడూ తెలియ నివ్వను. అంతే!"

ముసలివాళ్ళను చూచిన - చెరువు గట్టుమీది మఱ్ఱిచెట్లూ, వేపచెట్లూ, జువ్వి చెట్లూ గాలికి గలగలమంటూ ఏవో రాగాల్ని ఆలాపిస్తున్నాయి. చెట్లమీద రకరకాల పక్షులు...తరాలనుంచి ఇక్కడే నివసిస్తూ...ఈ చెరువునీరే తాగుతూ జీవనయానం చేస్తూ రకరకాల ధ్వనుల్ని కల్పిస్తున్నాయి.

మధు ఆలోచించసాగాడు-'ఈ పల్లెటూరి వాతావరణానికీ నగరవాతావరణానికీ ఎంత భేదం వుంది! ఇక్కడ 'వసుధైకకుటుంబకమ్' అనేదాన్ని అమలుపరుస్తుంటే-అక్కడ ప్రక్క ఇంట్లో ఎవరుంటున్నారో తెలీదు! విలాసాలకూ, వినోదాలకూ, కేఫ్‌లకూ బీచ్‌కీ-డబ్బు ఖర్చు పెట్టినవాడు గొప్పవాడు! విలాసంగా భోంచేస్తూ కాస్త కాస్త తిని - తక్కిందాన్ని పెంటకుప్పలమీద పారేయించటం ఫేషన్! ప్రతివాళ్ళూ సినిమాల్నిగూర్చీ, గుఱ్ఱప్పందేలనుగూర్చీ, క్రికెట్ మేచ్‌నుగూర్చీ - చర్చించుకోవటం సరదా! వీళ్ళలా కాదు - దేశం మొత్తానికే పంటలు బాగా పండించి ఆహారపదార్థాల్ని సరఫరా జేస్తున్నారు. ఇంత తమ తిని - మరి ఇంత ఇతరులకు పెట్టే స్థితిలో వున్నారు!

మధు చెరువుగట్టుమీద కూచున్న పెద్ద మనుషుల్ని సమీపించడంతో - వాళ్ళల్లో నుంచి ఎవరో అన్నారు-'ఎవరు? మధుసూదనుడా! ఏం రా బాబూ-ఇప్పుడేనా ఏంటి పట్నంనుంచి రావటం? ఏంటి కబుర్లు?' మధు యథోచితంగా సమాధానం చెప్పాడు! ఇంతలోకి వాళ్ళల్లో ఎవరో— కాస్త కూచొని మద్రాసు సంగతులేంటో కాస్త చెప్పమని అనటంతో మరొకరు— 'ఏంటే కిష్టయ్య బావా! వాడు ఇంటికెళ్ళి స్నానంచేసి కాస్త ప్రయాణపు బడలిక తీర్చుకోవాలంటావా లేదా?' అని అన్నారు. ఇంతలోకే మధు అందుకొని అన్నాడు— 'ఏం లేదు కిష్టయ్య బాబాయ్, మద్రాసు రంగురంగుల కాగితపు పూవులాంటిది— చూడ్డానికి చాలా అందంగా వుంటుంది. అయితే దాంట్లో సుగంధం శూన్యం! మన పల్లెటూళ్ళు నిజమైన పూవుల్లాంటివి - ఇక్కడ సుగంధం విరజిమ్ముకొని నలుదిశలకూ వ్యాపించి నవోత్సాహాన్ని కలిగిస్తాయి.' మధు 'మళ్ళీ కన్పిస్తా'నని బయలుదేరుతున్న సమయానికి-మద్రాసును గురించి విన్న కిష్టయ్య బాబాయి అన్నాడు-'మధుసూదనుడూ! మ్రకారులో కాస్త చదువుకొని ఉపయోగానికి వచ్చినవాడివి నువ్వొక్కడవే కన్పిస్తున్నావు! అయితే- నీవు మాత్రం నీ తలిదండ్రుల్ని కాస్త కనిపెట్టి వుండు. మీ అన్నవాళ్ళను నానా యాతనలు పెడుతున్నాడు. కట్నం తీసుకోకుండా పెళ్ళిచేసినందుకు మీ నాన్నను-మీవాడు సాధిస్తున్నాడు! నీ చదువు ఖర్చు క్రింద - నీకున్న ఆస్థిఅంతా అయిపోయినట్లు అందరితోనూ చెబుతున్నాడు! కాస్త ఈ ఊబిలోనుంచి బయటపడే మార్గం ఆలోచించు!'

ఈ విషయాలు వినేప్పటికి మధు నవనాడులు ఒక్కసారిగా కృంగిపోయాయి. వాళ్ళ అన్న తనురాసిన ఉత్తరాలకు సమాధానం ఎందుకు ఇవ్వలేదో ఇప్పుడు బోధపడింది. పెంచి పెద్దవాళ్ళను చేసినందుకు వాళ్ళకు లభించాల్సిన ప్రతిఫలం ఇదేనా? మారుమాట్లాడకుండా గబగబా అడుగులేసుకుంటూ దూకుడుగా తన ఇంటివేపుకు వెళ్తున్నాడు. దారిలో ఒకళ్లిద్దరు కన్పించి ఏదో అడిగారు. కాని మధు తమాయించుకొని సమాధానం చెప్పలేకపోయాడు! కొన్ని నిమిషాలక్రితం తనలో ఎంతో ఆనందం పొంగి పొర్లిపోయింది. ఇప్పుడు - ఏదో తెలీని ఉద్వేగం హృదయాన్ని చీల్చుకొని బయటికి రావడానికి ప్రయత్నిస్తోంది.

ఇంటిని సమీపిస్తున్నకొద్దీ అతనిబాధ అధికమవుతోంది. ఆరునెలల్లోనే ఎంత మార్పు వచ్చింది? మనసులు మారడానికి ఒకరోజు చాలు! పైగా దీనికి పెద్దపెద్ద కారణాలు కూడా వుండనక్కర్లేదు! అమృతం ఒలికిపోయినచోట - హాలాహలం ప్రవహిత మవుతుంది. మధు మనస్సులోని భావాల తాలూకు దృఢత్వం ఛేదించబడుతోంది - ముక్కలు ముక్కలుగా!

మధు ఇంటిని సమీపించాడు. బజారు వేపున గోడకు పైఎత్తున ఒక చిన్న మఱ్ఱి చెట్టు మొలిచింది. ఆ కారణంగా...గోడ కొంచెం నెట్టికొట్టింది. చెట్టు పెద్దదయితే గోడ రెండుగా విడిపోవచ్చు! ఇలాంటిది-మధు ఇదివరలో చూడలేదు. మలుపు తిరిగి గబగబా మెట్టెక్కి తలుపు ధడాలున తోసుకొని ఇంట్లోకి వెళ్లాడు! అరుగుమీద నులకమంచంమీద అతని తండ్రి నిద్రపోతున్నాడు! తల్లి వాకిట్లో గడపప్రక్కన కూచొని పాతచీరెకు అతుకులేసి కుట్టుకుంటున్నది. మధు వెళ్లడంతో - చూచి ఆశ్చర్యపడి-'వస్తున్నానని ఉత్తరం రాయలేదేం బాబూ!' అని అన్నది. మధుకు కోపం ఉబుకుతూ ఉబుకుతూ వస్తున్నది. కాని ఆపుకున్నాడు. తల్లివేపు చూచాడు. అతనికి జాలివేసింది. ఒక పాత చీరె చిరుగులు కన్పించనీయకుండా కట్టుకున్నది. తన తల్లికి ఇలాంటి దుస్థితి ఎందుకు కలగాలి? 'అన్నయ్యేడీ?' అన్నాడు మధు! 'గొల్వేపల్లి పొలాన కుప్పనూరుస్తున్నాడు! ఇప్పుడే పాలేరు అన్నం పట్టుకెళ్లాడు-' అని సమాధానం చెప్పింది- తల్లి! మధు వదినె - గదిలో పడుకున్నది కొడుకుతో! మధు మాటలు విని బయటికైనా రాలేదు. ఇలా రాకపోవటం మధుకు కష్టమనిపించింది.

కుప్పనూర్చేపనిలో వుండి మధు అన్న - ఆరోజు సాయంత్రం కూడా ఇంటికి రాలేదు. పాలేరు రాత్రి భోజనం కూడా పొలం పట్టుకెళ్లాడు. ఆరాత్రి మధుకు నిద్రపట్టలేదు. 'పెళ్లి చేసుకున్నది-తనయితే నాన్నను సాధించడం దేనికి? తన మొహాన్నే అడగాల్సిందేదో అడగొచ్చుగా? ఇంటిగుట్టు రచ్చకెక్కించటం దేనికి? ఈ బోడి ఆస్తి ఎవరిక్కావాలి? నా బతుకు నే బతకగలను! కావాలంటే అమ్మానాన్ననుకూడా తనవెంట తీసుకెళ్తాను! అంతేగాని ..... ఇక్కడ కూటికీ గుడ్డకూ యాతనపట్టం నాకిష్టంలేదు.' అని ఏవేవో ఆలోచిస్తున్నాడు మధు! ఆ అర్ధరాత్రే-గొల్వేపల్లి పొలం వెళ్లి వాళ్ల అన్నతో-విషయమేంటో తేల్చుకోవాలనుకున్నాడు. బయట కటిక చీకటులు అల్లుకొని వున్నాయి, మనుషుల్లోని వైషమ్యాలకు మల్లే! ఆ అంధకారంనుంచి ఏవో వింతధ్వనులు చీల్చుకొని వస్తున్నాయి - మధులోని విపరీత భావాలకు మల్లే!

రాత్రంతా అనేక భావనలతో మధు హృదయం కుతకుతలాడింది. ఉదయం అయ్యేసరికి అతనిలో అన్నీ ఇగిరిపోయాయి- వూళ్ళోని మిత్రులూ, చెరువుగట్టుమీది గ్రంథాలయం, ఊరి బయట తమారిక వేపున్న వంతెనా గుర్తుకు రావటంతో!

గుడివాడనుంచి పెట్టె బెడ్డింగూ వచ్చాయి. కాలకృత్యాలు తీర్చుకొని, బట్టలు మార్చుకొని అలా గ్రంథాలయంవేపుకు వెళ్ళడానికి సంసిద్ధుడవుతూన్న సమయానికి - పొలంనుంచి వాళ్ళ అన్న వచ్చాడు. అయన్ని చూచి మధు లోనికొచ్చాడు. వాళ్ళన్న కొంచెం సేపు తటపటాయించాడు. బహుశా తలిదండ్రులిద్దరూ కలిసి తన మీద ఏవేవో చెప్పివుంటారని! ఆ భావం రావటంతోనే...ఏదో బయటపని వున్న వాడల్లే - చావిడి వేపుకు వెళ్ళిపోయాడు. మధు గ్రంథాలయం వేపుకు వెళ్ళాడు!

ఆ రోజు మధు ఆనందానికి మేరలేకపోయింది. మిత్రులందర్నీ కలుసుకున్నాడు. లైబ్రరీలోనే! బోలెడన్ని సంగతులు చెప్పాడు. వాళ్ళవి అనేకం విన్నాడు! తనతోపాటు చదువుకొని ఫేలయిన విద్యార్థులు మరల మార్చి పరీక్షలకు డబ్బు కట్టారు! ఇక్కడుంటే చదువులు సాగవని సంక్రాంతి పండుగయ్యాక...బందర్లో

★ మానవుడు మరణిస్తున్నాడు ★

వుండి చదువుతారట! 'నీకేమోయ్! తెప్ప దాటావు! మేమే నట్టనడి సంద్రాన వున్నాం' అన్నాడు - వాళ్ళల్లో ఒకతను! 'తెప్ప దాటకపోవటంలోనే ఆనందం వుంది! మనస్సుకి ఏదీ అంటదు - తెప్ప దాటినాక అన్నీ సమస్యలే! వాటినుంచి తెప్పరిల్లుకోటం మహాకష్టం' అన్నాడు మధు! ఆ సమస్యలేంటో, వాటినుంచి తెప్పరిల్లుకోటం ఏంటో - దీనిమీద వాళ్ళు తర్జన భర్జనలు చేయలేదు! పరీక్షల్ని గూర్చి, కాలేజీ లెక్చరర్లను గూర్చి - అక్కడ చదువుకునే ఆడపిల్లలనుగూర్చి రకరకాల సంభాషణలు అక్కడ దొర్లిపోయాయి! కాసేపు సినిమాల్నిగూర్చి చర్చించుకున్నారు. ఆపైని రాజకీయాలు! ఆ తరువాత - మద్రాసు అసెంబ్లీ గొడవలు! ఇలా ఒకదాని తరువాత ఒకటి...విసుగు విరామం లేకుండా మాట్లాడుకొని ... సాయంత్రం ఐదుగంటలు కావటంతో - అంతా ఊరి బయటకు బయలుదేరారు! అక్కడ వంతెన మీద కాళ్ళ అదివరకే అక్కడ కూచున్న పెద్దమనుషుల జత జేరి...ఎవరిపొలం బాగా పండిందీ, మినములూ పెసలూ ఏ ధరలో వున్నవీ, క్రొత్త ధాన్యం ఏ ధరన అమ్ముతున్నదీ-లక్షప్రశ్నలు వేసి తెలుసుకున్నారు.

రాత్రి ఎనిమిది గంటలకు మధు తిరిగి ఇంటికొచ్చాడు. వాళ్ళ అన్న బయట మంచంమీద పడుకున్నాడు. మధు వదిన- అరుగుదగ్గర క్రింద కూచున్నది. వాళ్ల నాన్న బయట అరుగుమీద కూచొని... ఎవరితోనో మాట్లాడుకుంటూ చుట్ట కాల్చుకుంటున్నాడు. మధు ముందు వాకిలి దాటి...మరల లోపలి గడప దాటుతుండగా......'మద్రాసు ఉద్యోగం ఎట్లా వున్నది' అన్నాడు వాళ్ల అన్న! మధు ఒక్క నిమిషంపాటు ఆగి 'బాగానే వుంద' న్నాడు. వంటింటి వాకిట్లోనుంచి తల్లి కేకేసింది-నీళ్ళు చల్లారిపోతున్నా యని! ఉభయుల్లో సంభాషణ ముందుకు సాగలేదు. స్నానం చేసి అన్నం తినేప్పుడు మధుతో చెప్పింది, తల్లి-'ఈ ఇంట్లో - నీ పెళ్ళితో మనస్పర్థలు ప్రారంభమయ్యాయి! మీ వదిన రోజూ ప్రతి చిన్నదానికీ- అనరాని మాటలు అంటుంది. ఇక మీ అన్న మీ నాన్నను సాధించని ఘడియ లేదు. స్కూలు ఫైనలు చదువుకున్న మొడుకు ఆస్తి ఏమీ లేకపోయినా పదివేలు కట్నం దొరకుతూంటే - నీవిషయంలో చేతులారా మీ నాన్న చెడగొట్టా డని - వాడి సాధింపు! మధు మారుమాట్లాడలేదు. స్నేహితుల మధ్య కూర్చొని రావటంవల్ల హృదయమేదో తేలికగా వుంది. ఇప్పుడు మరల - ఆలోచనల భారాన్ని మోసేందుకు అతనికి ఇష్టం లేదు. గ్రామసీమల కుటుంబాలు నిర్విచారంగా జీవనయానం చేస్తూ పోవాలని అతని అభిలాష! వైషమ్యాలకు అక్కడ తావుండకూడదు!

మధు తల్లి ప్రేమతో పెట్టిన అన్నం తిని- వసారాలో వేసిన మంచంమీద మేను వాల్చాడు! ఊరికి మధ్యలో చెరువు, చెరువుగట్టుమీద - పెద్ద బజారుకు ఎదురుగా గ్రంథాలయం, గ్రంథాలయం ప్రక్కనే కూచునే పెద్దమనుషులు-తామ రాకులమీద, వికసించిన పూలప్రక్క చేపలకోసం... నిశ్చలంగా నిలబడి వుండే తెల్లటికొంగలు" ఇవే మాటిమాటికీ అతని ఎదుట సినిమా బొమ్మలకు మల్లే కదుల్లాడుతున్నాయి. మధ్య మధ్యన తనకూ తన సోదరునిమధ్యా వున్న దూరాన్ని కొలుస్తున్నాడు.

* · * *

బ్రహ్మముహూర్తం వేళ.. ఊరంతా సందడిగా ఉంది. పాలాలు వెళ్ళేవాళ్ళు వెళ్తున్నారు. కావిళ్ళతో నీళ్ళు తెచ్చేవాళ్లు తెస్తున్నారు. హరిదాసులు...రోజుకిమల్లే - 'నిన్నే నమ్మినారా రామా!' అంటూ బయలుదేరారు! నవయువతులకు ముగ్గువేయటం సరదాగావుంటే...అంతకంటే చిన్నపిల్లలకు గొబ్బిమ్మలు చేయటం సరదాగా వున్నది. ఎనిమిదిగంటలదాకా నిద్రపోవడానికి అలవాటుపడ్డ" మధు... ఒక్కసారిగా బైట ఏదో పెద్ద గలాభా విన్పించేప్పటికి ఉలిక్కిపడి లేచాడు! ఆ గందరగోళం తనింట్లో దేమో అనుకున్నాడు' కాని అది పూర్తి గ్రామానికే సంబంధించిందని - మధుకు తెలీలేదు. 'ఏమిటి? ఏమిటి?' అంటూ హడావిడిగా బయటికివచ్చాడు. జనం గుమిగూడి - 'నారాయణమూర్తి మరణిస్తున్నాడు!' అని కేకలు పెడుతున్నారు. మధు శరీరంలో ఒక్కసారిగా రక్తసంచారం ఆగిపోయినట్లనిపించింది. 'పంటకాలవ ప్రక్కన ఎవరో చంపి పడేశారు.. రక్తం కాలవగా పారుతున్నదట - ఇంకా కొన వూపిరుంది' - ఈమాటలు మళ్ళీ జనంలోనుంచి వినిపించాయి. కాని మధుకు బోధపడలేదు. 'ఆయాన ఎందుకుమరణిస్తున్నాడు- ఎవరీ ఘాతుక కార్యానికి ఒడిగట్టారు?' అని బిగ్గరగా అరుస్తూ అక్కడ నిలుచున్న జనాన్ని అడుగుతున్నాడు. ఇంతలోకే మధు తల్లి బయటికి పరుగెత్తుకొనివచ్చి - రెక్కపుచ్చుకొని లోనికి తీసుకెళ్ళింది. వాళ్ళనాన్న...మధును ఉద్దేశించి అన్నాడు - "ఎందుకురా నీవిలా ఉద్రేకపడతావు? ఇక్కడ మనుషుల్లో లోపల లోపల రాజుకునే ద్వేషాల ఫలితమే ఈ హత్య! ఒకళ్ళను చూస్తే మరొకళ్ళకు గిట్టదు! ఎవడైనా నాలుగు డబ్బులు సంపాయించుకుంటూంటే ఓర్వలేని తనం! ప్రతి నిత్యం...ఈ పెద్దపెద్ద రైతులదగ్గర చిన్న కారు రైతులంతా దాసోహం అంటూ వుండాలి! క్రిందటి సంవత్సరంనుంచే మన స్పర్ధలు మరింత పెరిగిపోయాయి! కమ్యూనిస్టుల హడావిడి జాస్తిగా వున్నప్పుడు... ఊళ్ళోని ఒకళ్ళిద్దరు పెద్దమనుషులు పోలీసుల్ని వెంటేసుకొని...వాళ్ళకు గిట్టనివాళ్ళందర్నీ కమ్యూనిస్టులేనని చెప్పగా... వాళ్లను యమయాతనలకు గురిజేశారు పోలీసులు! బూతులు తిట్టారు. ఇంట్లోవున్న సామాను చిందరవందర జేశారు. పచ్చళ్ళ జాడీలు పగలగొట్టారు. గుడివాడ తీసుకెళ్ళి బాగా చితకగొట్టి పంపించారు! అయితే, నిజంగా వాళ్లు కమ్యూనిస్టులు కారు! కక్షసాధించుకోటానికి చేసిన కుతంత్రం ఇది! దాంతో ఊళ్ళో రెండు పార్టీలయ్యాయి! క్రిందటి ఎన్నికల్లో కమ్యూనిస్టులంటే ఇష్టం లేకపోయినా...గ్రామ తగాదాల్ని పురస్కరించుకొని-ఒక పార్టీవాళ్ళు కమ్యూనిస్టులకే ఓట్లిచ్చారు. వైషమ్యాలు రాజుతున్నాయి. అబద్ధపు సాక్ష్యాలతో, దొంగ పత్రాలతో అనేక కేసులు నడిచాయి-ఉభయుల మధ్యా! ఒక బంజరుభూమి సాగు విషయంలో కూడా ఒక వర్గం వాళ్లు అటకాయిస్తే మరొక వర్గం 144 సెక్షను తెప్పించి పోలీసు ఆసరా తీసుకున్నది. పోతే, రోజూ పొలం నీళ్ళవంతులదగ్గర తగాదాలే! ఇవి రోజురోజుకీ ముదిరిపోతున్నాయి. పెద్ద పెద్ద రైతులంతా వెనకుండి చిన్నకారు రైతుల మధ్య తగాదాలు పెంచి కేసులు నడిపిస్తారు. ఈ కేసులు ఫెడరల్ కోర్టూ, ప్రివీకౌన్సిల్ దాకా కూడా నడిపించడానికి వీళ్ళు ఎల్లప్పుడూ సిద్ధమే! ఖూనీలు జరగడం ఇదివరకెప్పుడూ లేదు. ఇదే మొదలు!...ఆషామాషీగా తిరిగే మీకుర్రాళ్ళకు ఈ విషయాలన్నీ తెలీవు మీకేగాదు - బయటి ప్రపంచానికే ఇక్కడి లోతుపాతులు తెలీవు! తెలుసుకొని కూడా ఎవరేమీ చేయలేరు!"

ఇవన్నీ విని మధు కొయ్యబారిపోయాడు! పెదిమల చివర గగుర్పాటు కలిగింది. కనురెప్పలు చెమ్మగిల్లాయి. ఏదో దుఃఖం ఉబుకుతోంది. మారుమాట్లాడలేక

మధు మరల బయటికి వచ్చి నిలుచున్నాడు! బయట ఎవరూ లేరు. ఆలోచనలభారంతో క్రుంగిపోతున్న మధు- బయట అరుగుమీద కూలబడ్డాడు. ఇంతలోనే మరల ఏదో గల్లంతు విన్పించింది. మధుకు లేవ బుద్ధి వేయలేదు. అలాగే కూచొని ఆలకిస్తున్నాడు. గందరగోళం తనను సమీపించింది......'నారాయణమూర్తి శవంతోనే మరో శవం కూడా ఈరోజు శ్మశానానికి వెళ్తుంది. వాడెవడో మాకు తెలుసు! వాడి రక్తాన్ని ఇవ్వాళ్ళ కళ్ళచూస్తాం. మేమంత చేతులు ఛచ్చిలేం!' ప్రతిపక్షంవాళ్ళు కేకలు పెట్టుకుంటూ వస్తున్నారు. మధు అటువేపు తేరిపారజూచాడు! ఒక మంచం మీద చచ్చిపోతున్న నారాయణమూర్తిని పడుకోబెట్టి ఇంటికి చేరుస్తున్నారు. ఇంకా రక్తం క్రింద కారుతూన్నది. తల రక్తపు ముద్దలాగా కన్పిస్తున్నది. ఒక చెయ్యి వూడిపోటానికి ఇంకొంచెం పట్టున్నది. వంటిమీది గుడ్డలు అస్తమిస్తున్న సూర్యుడిలా వున్నాయి.

మధు మనస్సు వికావికలైపోయింది. ఆనందం వెల్లివిరిసిపోవలసిన పల్లెపట్టుల్లో ఇలాంటి ఘోరతమఘటనలుజరిగిపోతాయని మధుస్వప్నంలో కూడా ఊహించలేదు. మానవుడు మరణిస్తున్నాడు. మానవత్వం నశిస్తోంది. మరణిస్తున్న మానవుణ్ణి,నశిస్తున్న మానవత్వాన్ని...రక్షించాల్సిన బాధ్యత తనమీదే వున్నట్లు మధు భావించాడు. మార్గోపాయంకోసం ఆలోచింపసాగేడు. 'ఒకరినొకరు చంపుకోవటం వల్ల మీరేమీ సాధించలేరు ..పరిస్థితుల్ని సమన్వయం చేసుకొని జీవించటానికి ప్రయత్నం చేయండి. మీ బిడ్డలకు మీరు ఒక నూతన పథాన్ని చూపించండి' - అని ప్రతి ఇంటికీ వెళ్ళి చెబుదామనుకున్నాడు! స్నేహితుల్ని ఏకంచేసి...'మన తండ్రుల హృదయాల్లోవున్న వైషమ్యాల్ని తీసేసి ఒక నూతన జగత్తును మనం సృష్టించి రాబోయే తరం వాళ్ళకు ఒక ఆదర్శాన్ని ప్రదర్శిద్దాం!' అని ప్రబోధం చేయాలనుకున్నాడు! క్రొత్తగా మున్సబుగిరి చేస్తున్న స్నేహితుణ్ణి కలుసుకొని- 'ఈపరస్పర ద్వేషాలు అంతరించే విధానం ఆలోచించమని ప్రాధేయపడాలనుకున్నాడు. కాని మధు కూచున్న చోటినుంచి లేవలేకపోయాడు!

ఆపూట మధు అన్నంతినలేకపోయాడు. తల్లీ తండ్రీ ఇద్దరూ బ్రతిమలాడారు. వినలేదు. ఉదయంనుంచీ బయట అరుగుమీద నిశ్చలంగా కూచున్న మధును ఉద్దేశించి వాళ్ల అన్న అన్నాడు - 'ఏంటోయ్! ఊళ్లోవాళ్ళు చస్తుంటే నీకెందుకొబాధ! వాళ్లవైషమ్యాల్ని గూర్చి నీవేమీ చింతించనక్కర్లేదు!' మధుకు ఉద్రేకం ఆగలేదు. ఈ విషయంలో వాళ్ళ అన్న తనకు సలహా ఇవ్వటం సుతరామూ ఇష్టంలేదు. అందుకని అన్నాడు. 'నీలాంటి వాళ్ళుండబట్టే గ్రామాలిలాతగలడ్డాయి. మీరు ముందు కుటుంబాల్లో చిచ్చురగిలిస్తారు. ఆ తరువాత అది అనేక గ్రామాలకూ, ప్రాంతాలకూ, దేశాలకూ ఆవరిస్తుంది. నీలాంటి వాళ్ళు యావత్ ప్రపంచానికేముప్పుచేటు!' ఆతరువాత మధుఅక్కడఆగకుండా బయటికెళ్ళిపోయాడు. బజార్లో ఒక్క పురుగూ కన్పించలేదు. అందరూ బజారువేపు తలుపులు బిడాయించుకొని లోపల కూచున్నారు. చెరువు గట్టుమీద కూడా ఎవరూ కన్పించలేదు. గ్రంథాలయం తలుపులు కూడా మూసుకొని వున్నాయి. మద్రాసు అసెంబ్లీ చర్చల మీదా, హిందుస్తాన్ సరిహద్దులమీది సంఘర్షణలను గూర్చీ, కొరియాలో జరిగే అమెరికన్ విమానదాడుల్ని గూర్చీ - వాదోపవాదాలు చేసుకునే - తన స్నేహితుల్లో ఒక్కడూ అక్కడ కన్పించలేదు. గ్రంథాలయానికి సమీపంలో కూర్చొని - జీవిత నశ్వరత్వాన్ని గూర్చీ, కర్మఫలాన్ని గూర్చీ చర్చించుకుంటూ - 'ఇది అంతా ఏ జన్మలోనో చేసుకున్న పాపఫలం! అసలు కలియుగంలో ధర్మమే ఒక పాదం - అదీ పూర్తయిపోయింది.' అని చెప్పుకునే పెద్ద మనుషులు అక్కడలేరు! కనీసం లంకపొగాకు ప్రాశస్త్యాన్ని గూర్చి చర్చించుకునే ముసలాళ్ళు సైతం అక్కడ కన్పించడంలేదు. అటూ ఇటూ తేరిపారజూచి మరల తిరిగివచ్చి మధు గ్రంథాలయం ముందున్న అరుగులమీద కూచున్నాడు దిగాలుపడిన హృదయంతో!

మరల వెనక్కి తిరిగిచూచాడు. గ్రంథా

[55 వ పేజీ చూడండి]

★ అనాది వృత్తి ఏది? ★

ఒక డాక్టరు, ఒక యింజనీరు, ఒక రాజకీయ వేత్త ముగ్గురూ ఒకరోజున ఒకచోట సమావేశమై, 'ప్రపంచంలోకల్లా అతి పురాతనమైన వృత్తి ఏదీ' అనే విషయం మీద వాదోపవాదాలు ప్రారంభించారు.

ముందుగా డాక్టరు వైద్యవృత్తే అతి ప్రాచీనమైనదని అంటూ, అందుకు తార్కాణంగా బైబిల్‌లోని భాగాన్ని యిలా వుటంకించాడు. "ఆదిలో ఆదామును మాత్రమే సృష్టించిన భగవంతుడు, ఆ ఆదాము అస్థిపంజరంలోని ఒక ఎముకను తుంచి, అందులో నుంచే హవాను సృష్టించాడు. ఆ ఎముకను తుంచటమంటే అది శస్త్రప్రయోగానికి సంబంధించిన విషయం"

వెంటనే యింజనీరు అందుకుని "ఆదామును సృష్టించకపూర్వమే భగవంతుడు కల్లోలంలో నుంచే యీ విశ్వాన్ని సృష్టించాడు. అలా కల్లోలంలో నుంచీ విశ్వసృష్టి జరిగిందంటే, అందులో ఎంతో యింజనీరింగ్ పనితనం యిమిడి వుంది" అన్నాడు.

ఆయన ఆవాక్యం ముగించీ ముగించక ముందే, రాజకీయవేత్త కల్పించుకొని, "ఆ! ఆ! అట్టె! అట్టే - విశ్వసృష్టికి పూర్వం కల్లోలం వున్నదన్నావే - అదెవరు సృష్టించారూ? - మా రాజకీయ వేత్తే!" అన్నాడు.

* గోపి చేసిన గోల *

(౩౮-వ పేజీ తరువాయి)

చెప్పింది. ముందు డాక్టర్ని పిలుచుకురండీ!

రామూ : లక్ష్మీ; గోపి ఏ మందమ్మా త్రాగింది? ఏదీ ఆ సీసా తీసుకురా చూదాం.

లక్ష్మి [సీసా తెచ్చి చూపిస్తుంది] ఈ మందే నాన్నా, నేను వచ్చేటప్పటికి నోట్లో వేసుకుంటున్నాడు. 'ఈ మందు తీయగా లేదేమే అక్కా' అనికూడా నన్ను అడిగాడు నాన్నా!

రామూ : [మందు పేరు చదివి] ఆరి వెధవ! దీని కేనా ఇంత హంగామా. ఈ మందు ఏమీ ప్రమాదం చెయ్యదు. అరే. గోపి. అరే గాడిదా! నిన్నే! ఎట్లా వుంది రా? [లేవదీసి కూర్చోబెడతాడు]

గోపి : [కళ్లు నులుముకొంటూ] అక్క చెప్పింది నాన్నా, విషమని. మా మాష్టరు చెప్పారు-విషంతింటే చచ్చిపోతారని. అది తిన్న తరువాత నాకేమో కళ్లు తిరిగినట్లు అనిపించింది. [తండ్రి ముఖం కేసి చూసి] ఇప్పుడు కాస్త తగ్గినట్లే ఉంది నాన్నా!

లక్ష్మి : అవును నాన్న. సీసా మీద ఎఱ్ఱ సిరాతో "పాయిజన్" అని వ్రాసివుందికదా నాన్న? పాయిజన్ అంటే విషమేగా?

రామూ : పోనీ పిచ్చతల్లి! ఆ ఇంగ్లీషు మందులు అంతేనే. మోతాదు మించితే ఏ మందైనా ప్రమాదం చేస్తాయి. అయినా, అరేయ్ గోపీ నువ్వీ మందుల పేరవి తెలుసు ఎందుకు తెరిచావో చెప్పు.

గోపి : లేదు నాన్న...అక్క మరే...

రామూ : అక్క తీయమందా?

గోపి : లేదు! నాన్నా! చీట్ల పేక ఆడ్తామని, పేక, బీరువాలో ఏమైనా ఉందేమో చూడమంది నాన్నా.

రామూ: నేను ఇంట్లో వున్నంత సేపు పుస్తకాలముందు కూర్చొని, నేను అల్లా అటు గా బయటకు వెళ్లానో లేదో, యింతలో మీకు చీట్లూ, పేకముక్కా కావల్సివచ్చాయేం? మీరు యికచీట్ల పేక తాకినా, దాని పేరెత్తినా, మరోకళ్లు ఆడుతున్న చోట చేరినా వళ్ళు చీరేస్తాను. తెలిసిందా? ఆఁ!...

గోపి : అక్క ఆడ్దామంది నాన్నా!

తల్లిదండ్రులను గురించి పిల్లలచేత ఒకమేష్టారు కాంపోజిషన్ వ్రాయించారు. ఒక కాంపోజిషన్‌లో ఇలా వుంది.

"అలవాట్లు మార్చటానికి వీలులేనంతగా ముద్దుబారి పోయిన మీదటనే పిల్లలకు తల్లిదండ్రులతో పరిచయం ఏర్పడుతున్నది. ఇది అత్యంత శోచనీయము."

రామూ · ఏమే!......తోడు దొంగలు యిద్దరూ దొరికారు. ఊ! చూస్తారేం...పోయి చదువుకోండి.

[గోపి, లక్ష్మి బిక్క ముఖాలతో గబగబా పోయి చాపమీద కూర్చుని చదువుకొంటూ వుండగా, తెర పడుతుంది.] ★

* మానవుడు [illegible]

(11-వ పేజీ తరువాయి)

లయం కాకం చేసివుండి. గోపాల వీరు వాల్లో గాంధీగారు రాసిన పుస్తకాలు అనేకం వున్నాయి. దేశానికి ఆయన తన అహింసా సిద్ధాంతంద్వారా - ఒక నెత్తురు చుక్క పడనీయకుండా స్వరాజ్యాన్ని ప్రసాదించగలిగాడు! తన సిద్ధాంతాలన్నిటినీ ఆయన వాటిలో వివరించాడు. షెల్ఫుల మీద అనేక పత్రికలు పడివున్నాయి. ప్రపంచంలో శాంతి సౌఖ్యాలు నిర్పరాలని ఉద్బోధిస్తూ సంపాదకీయాలు రాయబడివున్నాయి ఈ విషయా లన్నిటినీ రోజూ అక్కడికివచ్చి - అందరూ చదివి వెళ్తారు. లేదా చదివించుకుంటారు. కాని వాటిని ఆచరణలోకిమాత్రం ఎవరూ తీసుకరారు కాగితాలమీద రాయబడివున్న విషయాలు కాగితాలమీదనే వుంటాయి.

ఆలోచనల భారంతో క్రుంగిపోతున్న మధుకు ఏమీ పాలుపోవటంలేదు ఇంతలో ఎవరో పరుగెత్తుకుంటూ వస్తున్నారు. ఏదో ప్రమాదం వాటిల్లిందని మధు పసికట్టాడు. పరుగెత్తుతూనే వాళ్ళు చెప్పారు—

"నారాయణమూర్తి హత్యవల్ల ప్రత్యక్షమ్యాయంగా గాంధీజీ వెనుక మరో హత్య జరిగింది. తలకు తలా, చేతులకు చేతులూ - అన్నీ విడివిడిగా నరికి పడివున్నాయి" మధు ఈ మాటలు గొణుక్కుంటూ పరుగెత్తుతుంటూ వాళ్ళవాళ్ళ వెంటబడి వెళ్ళాడు!

అతని తల తిరిగిపోతోంది పంజాబ్‌లో బెంగాల్‌లో హిందువులు, ముస్లిములూ కొట్టుకు చచ్చారు! బయట. విభిన్న దేశాల మధ్య ఆటంబాంబులతో యుద్ధాలు జరుగుతున్నాయి. ఇక్కడ. ఒక వూళ్లోవుంటూ ఒకరకంగా జీవిస్తూ - ఒకజాతికి సంబంధించిన మనుషులు మతస్పర్థలతో ఒకరి నొకరు చంపుకుంటున్నారు వందలు, వేలు సంవత్సరాలనుంచి ఈ దేశంలో ఎవరో కొందరు స్థాపించిన శాంతిసౌఖ్యాల స్వర్గధామాల్ని నరకతుల్యం చేస్తున్నారు. నవజీవనం పొంది

పోవలసిన ఈ ప్రదేశాల్లో మృత్యువు తాండవనృత్యం చేస్తున్నది ఏదో ఒక పాశవికశక్తి ఇక్కడి మనుషుల్లో ప్రవేశించి వివక్షాజ్ఞానాన్ని అంతరింపజేసింది ఒకవేపునుంచి-అశ్రుధారలు! మరోవేపున రక్త ప్రవాహాలు!! ఇదే ఇక్కడి ప్రస్తుతస్థితి!

గ్రంథాలయం ముందు కూచోగా-తనకు ఎదురుగా నిర్జనంగా కన్పించే పెద్దబజారును చూచి మధుకు దుఃఖం ఆగిందికాదు. రోజూ ఆ బజారు ఎంతో సందడిగా వుండేది ఇప్పుడది మృతప్రాయంగా పడివుంది - ఈ చివరనుంచి ఆ చివరవరకు! రాతియుగంలో బహుశా ఇదంతా ఒక అడివిగా వుండివుంటుంది! ఇక్కడ వాసం చేసిన మనుషులు పశుప్రాయులైవుంటారు! కాలక్రమేణ నాగరికత అభివృద్ధి గాంచి— పరస్పర భాతృత్వంతో నిండిన నవజీవనం ఏర్పడిన రోజున మానవుడు - తనచుట్టూ అందాన్ని వెదజల్లి-ఎగుడు దిగుడు లేని ఈ బాటల్ని సృష్టించాడు! శాంతి సౌఖ్యాలు పొంగిపొరలిపోయాయి దీనికొరకు మానవుడు సతత యత్నం చేశాడు! కొన్ని వందల సంవత్సరాలు దీనికోసం తపస్సు చేశాడు ఆ తపస్సు ఫలించింది కాని ఇంతా అయ్యాక మరల మానవుడు పశుప్రాయుడయ్యాడు వెనక చేసినతపస్సంతా వ్యర్థమైంది ఇప్పుడు మరల వెనకటిలాగా అడవిమనుష్యులకుమల్లే ప్రవర్తిస్తున్నాడు శాంతి నశించిపోయింది ఇక్కడ రాక్షసత్వం రాజ్యమేలుతోంది ఇక్కడ నివసించేది - మానవులుకాదు మానవాకారంలో నిజంతువులు! అడవిజంతువులు!! అవి తనతోపాటు నివసించే జంతువుల్ని చంపి వాటి రక్తాన్ని తాగుతాయి!"

* * *

సాయంత్రం ఐదున్నరయింది కొద్దికొద్దిగా జనసంచారం కన్పిస్తోంది! వాళ్ళంతా గ్రంథాలయం ముందు మూడుబజార్లూ కలిసిన విశాలఖాళీ స్థలంలో ఏకం చేసి 'మీరు ఒకర్ని చూచి మరొకరు ద్వేషించుకోకండి విశాల దృక్పథంతో-మీరాబోయే తరంవారికి ఒక నూతన జగత్తును సృష్టించండి'- అని చెబుదామనుకున్నాడు! అతనికి అర్థంకాలేదు - జనం గ్రంథాలయానికి ఉత్తరపు వేపు నా దక్షిణపు వేపునా గుమిగూడుతున్నారు! అందరి చేతుల్లోనూ బాకాకర్రలున్నాయి కొందరిచేతుల్లో కత్తులు తళతళ లాడుతున్నాయి రోజూ సాయంత్ర సమయాల్లో వేదాంత రహస్యాల్ని గూర్చి చర్చించుకునే చోటూ, లంకపొగాకు ప్రాశస్త్యాన్ని గూర్చి తర్జనభర్జనలు చేసుకునే ప్రదేశంలో- ఈవూరి పెద్దమనుషుల కొడుకులు - కత్తులకు పదును పెట్టుకుంటున్నారు చెరువులో పచ్చటి ఆకుల మధ్య వికసించిన ఎర్రటి తామరపూలు - చాలా అందంగా కన్పిస్తున్నాయి వాటిచెంత తెల్లటి కొంగలు-దొంగజపం జేస్తున్నాయి! గ్రంథాలయం ముందు - ఉభయ పార్టీలవాళ్ళూ గిరిగీసుకొని ఎదురుబొదురుగా నిల్చొని కొట్లాడుకోటానికి సిద్ధపడుతున్నారని - మధుకు అర్థమైంది ఉదయంనుంచి సాయంత్రందాకా కలిసి వున్నట్లేవుండి - మనసుల్లో వైషమ్యాల్ని ప్రకోపింపజేసుకొని-తమ కొడుకులతో గ్రామకక్షల్ని సాధించుకోమని ఉసిగొలిపే-పెద్దమనుషులమీద మధుకు అంతులేనికోపం - ఉవ్వెత్తున లేచింది

ఈగ్రామంలోవున్న శాంతిని-ధ్వంసం చేసి రాక్షసత్వాన్ని స్థాపించటానికి చూస్తున్నారు వీళ్ళంతా! ఒకరి శవాలమీదినుంచి మరొకరు నడిచిపోవాలని పోటీపడుతున్నారు మానవత్వాన్నే సమూలంగా నాశనం చేసేందుకు ఆయత్తపడుతున్నారు

మధు ఇలా ఎప్పటికీ జరగనీయడు! తన సంస్కారాలను వృధాగా పోనీయడు! రాబోయే తరంవాళ్ళకు - ఇలా పరస్పరంగా చంపుకోటం అవివేకం'అని చెబుతాడు!

మధు చూస్తుండగానే కొట్లాట ప్రారంభమయింది తలలు పగుల్తున్నాయి చేతులు వూడిపోతున్నాయి నేలంతా రక్తంతో తడిసిపోతున్నది మధు చూడలేకపోయాడు తనకు బంధువులే అయినటువంటి ఒకతనిదగ్గరకువెళ్లి చేతిలోవున్న కత్తి-కర్ర లాక్కోబోతుండగా మరోవేపునుంచి మధు తలమీద బలమైన దెబ్బ తగిలింది దాంతో అతను క్రిందపడిపోయాడు! లేవబోయి మరల క్రిందపడిపోయాడు! మంచినీళ్ళని నోరు చూయించాడు కాని అతనివేపు చూచేవాళ్ళే లేరు! అంతా తమ ప్రతాపాల్ని ప్రదర్శించుకునే తూకంలో వున్నారు

పోలీసులకారు రావటంతో హఠాత్తుగా ఈ అలజడి ఆగిపోయింది ఎటువాళ్ళు అటు పారిపోయారు అక్కడ మిగిలింది - మధు ఒక్కడే! అతను మృత్యువుతో పోరాడుతున్నాడు!

మున్సబు సీతారామయ్య మధును గుర్తుపట్టి ఫలానా అని పోలీసులకు చెప్పాడు! పోలీసులు అతన్ని ఇంటికి చేరుస్తున్నారు దారిలో మధు - ఎదురుగా తూర్పుదిక్కున కన్పించే మంట లేమిటని అడిగాడు అవి గడ్డివాములు, ధాన్యంకుప్పలూను! ఇక్కడ మానవుడు మరణిస్తున్నాడు - అక్కడ మానవత్వం నశిస్తోంది!

మధును ఇంటికి తీసుకెళ్ళేప్పటికి— అతని తల్లి గావురుమని ఏడ్చింది తండ్రి దీనవదనంతో కొడుకువేపు చూస్తున్నాడు! మధు అన్న - తన పరాక్రమాన్ని ప్రదర్శించుకోటానికి వెళ్ళి ఇంకా తిరిగిరాలేదు

వాళ్ళమామ - మధును సంక్రాంతి పండుగకోసం వాళ్ళవూరు తీసుకెళ్ళేందుకు కొడుకును పంపించాడు, ఆ సాయంత్రమే! అక్కడ కమల ఎదురు చూస్తున్నది పందొమ్మిదో తేదీకల్లా మధు మరల మద్రాసు వెళ్ళి తన ఉద్యోగంలో చేరాలి! కాని మధు ఎక్కడికీ వెళ్ళలేడేమో?

చెరువులో వికసించిన తామరపూల మీదుగా - సూర్యుడు పశ్చిమాన ఎర్రటి రక్తం పూసుకున్నాడు! ఇక్కడ మానవుడు మరణిస్తున్నాడు ఊరిబయట మానవత్వం నశిస్తోంది ★

కుష్ఠు ★ బొల్లి

వగైరా మహామచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స, కాటలాగు ఉచితం జి వి రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ గోదావరి

నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది మేహము, నిక్కాక, నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు 8-4-0 పోష్టేజి 12 అ.
బి వి శ్రీ & కంపెని "ఆయుర్వేదసమాజం"
పెరిదేపి-నెల్లూరు జిల్లా

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu ChettySt, Madras